క్లుప్తంగా

రేషన్ దుకాణాల తనిఖీ



ఆత్మకూరు: పట్టణంలోని 16, 20వ నంబర్ రేషన్‌దుకాణాలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డీ పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసి సరుకుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఇంటింటికి రేషన్ సరుకుల సరఫరాను పరిశీలించారు. వీఆర్‌ఓ రవితేజ, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఆక్వాజోన్ రీసర్వే గ్రామసభ



కావలి రూరల్ : ఆక్వా రైతులకు ప్రభుత్వం రాయితీలు అందించేందుకు ఆక్వాజోన్ రీసర్వే చేపడుతోందని మత్స్యశాఖ సహాయ సంచాలకుడు ఎస్ శ్రీనివాసులు తెలిపారు. తాళ్లపాళెం సచివాలయంలో ఆక్వాజోన్ రీసర్వేపై గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఆక్వాజోన్ పరిధిలోని రైతులకు ప్రభుత్వం రాయితీపై విద్యుత్‌ను అందిస్తుందన్నారు. ఆక్వాజోన్ పరిధిలోని సర్వేనంబర్లను పంచాయతీ కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందన్నారు. రైతులకు అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. తాళ్లపాళెం సర్పంచ్ కటికాళ్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి ఎస్‌కే అబ్దుల్ సమద్, వీఆర్వో గిరిధర్‌రెడ్డి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వీ లక్ష్మీనాయక్,ఆక్వా రైతులు పాల్గొన్నారు.

సమయాన్ని పాటించాలి

సీతారామపురం: సచివాలయ సిబ్బంది సమయాన్ని పాటించాలని ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. అయ్యవారిపల్లి, బసినేనిపల్లి సచివాలయాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. బయోమెట్రిక్ హాజరు తప్పకుండా వేయాలన్నారు. మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు స్పందన నిర్వహించాలని సూచించారు.

సస్యరక్షణ కీలకం



కొండాపురం : మండలంలోని మర్రిగుంటలో శనగ పంటను ఏఓ ప్రసూన బుధవారం పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలను సూచించారు. శత్రు, మిత్ర పురుగులతో కలిగే లాభ, నష్టాలను వివరించారు. ఈ నెల 25లోగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు.

సీతారామపురం: మొక్కజొన్నను ఆశించే కత్తెర పురుగుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏఓ చెన్నారెడ్డి సూచించారు. మండలంలోని సింగారెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, బసినేనిపల్లిలో మొక్కజొన్న పంటను బుధవారం ఆయన పరిశీలించారు. రైతులకు సస్యరక్షణ చర్యలు సూచించారు. ఆయన వెంట ఏఈఓ నారాయణ, వీఏఏ సబీనా, రైతులు ఉన్నారు.

'ఉపాధి'పై గ్రామసభ

ఉదయగిరి: స్థానిక రైతుభరోసా కేంద్రంలో ఉపాధి హామీ పథకం గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఉదయగిరి పంచాయతీ పరిధిలో 1 ఏప్రిల్ 2020 నుంచి 31 మార్చి 2022 వరకు రూ.1.98 కోట్లతో చేపట్టిన 128 పనులను తనిఖీ చేసి గుర్తించి అంశాలను సామాజిక తనిఖీ బృంద సభ్యులు గ్రామసభలో చదివి వినిపించారు. సర్పంచ్ పాములూరి సామ్రాజ్యం, ఎస్సార్పీ సుబ్బారావు, డీఆర్పీ బొమ్మప్ప, ఏపీఓ శ్రీనివాసులు, ఈఓ నర్సయ్య పాల్గొన్నారు.

దెబ్బతిన్న కల్వర్టు పరిశీలన



ఆత్మకూరురూరల్: ఆర్టీసీ డిపోకు వెళ్లే రోడ్డులో డ్రైనేజీపై కల్వర్టు దెబ్బతిని ప్రమాదభరితంగా ఉండడంపై 'సాక్షి'లో 'ఆదమరిస్తే ప్రమాదం' శీర్షికన బుధవారం కథనం ప్రచురితం కావడంతో ఆర్టీసీ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. ఆర్టీసీ డీఈ ఫయాజ్ అహ్మద్, ఏఈ సుభాషణం, తదితరులు కల్వర్టును పరిశీలించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించడంతో కల్వర్టు దెబ్బతిని కూలిపోయిందన్నారు. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి నెలాఖరులోగా నూతన కల్వర్టు మంజూరు చేయించి శరవేగంగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

న్యాయం చేయాలని ధర్నా

మర్రిపాడు: ప్రభుత్వం మంజూరు చేసిన భూములను ఆక్రమించుకోవడంపై పొంగూరు కండ్రికకు చెందిన లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.గతంలో ప్రభుత్వం 23 ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను తమకు పంపిణీ చేయగా, ఇటీవల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అడంగల్‌లో పేర్లు నమోదు చేసుకుని భూములను ఆక్రమిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని, లేని పక్షంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. రైతులు మస్తాన్‌రెడ్డి, చినమస్తాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



సంగం: భోగి మంట వేసి కోలాటం ఆడుతున్న విద్యార్థులు



సంగం: రంగవల్లులు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



ఉదయగిరి: కృష్ణంపల్లి ఉన్నత పాఠశాలలో..

ఆత్మకూరురూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బట్టేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పెంచలయ్య ఆధ్వర్యంలో విద్యార్థినులు రంగవల్లులు వేసి అరటి పిలకలు, మామిడి తోరణాలతో పాఠశాలను అలంకరించారు. విద్యార్థులకు సంక్రాంతి క్రీడా పోటీలు నిర్వహించారు.

సంగం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయదుస్తులతో పండరి భజన, కోలాటం ప్రదర్శించారు. అనంతరం భోగి మంటలు వేశారు.

అనుమసముద్రంపేట: స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రధానోపాధ్యాయిని లక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినులతో కలిసి విద్యార్థినులు రంగవల్లులు తీర్చిదిద్దారు.

కావలి రూరల్ : గౌరవరంలోని ఆర్ఎస్సార్ స్కూల్‌లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణంలో రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. అనంతరం భోగి మంట వేసి సంక్రాంతి పాటలు పాడుతూ నృత్యాలు వేస్తూ అలరించారు.

ఉదయగిరి: కృష్ణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి కోలాటం వేశారు. అనంతరం భోగిమంటలు వేశారు. ప్రధానోపాధ్యాయుడు వీ శివరామిరెడ్డి సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు డీ రమేష్, శైలజ, కే రోజారమణి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరురూరల్: బట్టేపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



కావలిరూరల్: ఆర్ఎస్సార్ పాఠశాలలో..



ఏఎస్‌పేట: కేజీబీవీలో...

పేదలకు అండగా సంక్షేమ పథకాలు



ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: రాష్ట్రంలోని ప్రతి పేదకుటుంబానికి అండగా నిలిచేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. జక్కేపల్లి గూడూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా గడపగడపకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నారని వివరించారు. నివేశన స్థలాలు, ఇళ్లు, పింఛన్లు, రైతుభరోసా, అమ్మఒడి, తదితర పథకాలు నవశకానికి నాంది పలికాయన్నారు. జక్కేపల్లిగూడూరు, సుందరగిరివారికండ్రిగ, ఏబీ కండ్రిగ, నాగులవరం సర్పంచ్‌లు సురేష్, ఉప్పాల మాచర్ల, బత్తల శ్రీనివాసులు, రేగలగడ్డ రామారావు, ఎంపీటీసీ సభ్యులు మాధవ, సుందర్‌రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిబోయిన వీరరఘు, రెడ్డిపల్లి వరదారెడ్డి, పేరం వరదారెడ్డి, షమీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ పరిశీలన

కావలి : పట్టణంలోని రైతుబజారును ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతు బజారుకు సంబంధించిన సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రతి దుకాణంలో ధరల సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు, వ్యాపారుల కోసం రెండెకరాల్లో రైతుబజారును త్వరలో నిర్మిస్తామని, అక్కడ అన్నీ మౌలిక వసతులను సమకూరుస్తామన్నారు. ఎక్కడా అవకతవకలకు పాల్పడకుండా వ్యాపారులందరూ సమష్టిగా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కదిరి బాబారావు, కావలి ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బీ శివారెడ్డి, జెట్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, ఏఎంసీ డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

బీద రవిచంద్ర రాజకీయ దళారి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: కర్ణాటకలో వ్యాపారాల ద్వారా ఆర్థికంగా స్థిరపడిన తరువాతనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, టీడీపీ నాయకుడు బీద రవిచంద్ర మాదిరిగా రాజకీయ దళారి వ్యాపారాలు చేసి అక్రమంగా సంపాదించుకోవడానికి కాదని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 20 ఏళ్ల క్రితమే తాను కావలి ప్రాంత ప్రజల కోసం విద్యా సంస్థలు, వేడుకలకు కల్యాణ మండపం ఏర్పాటు చేశానని గుర్తుచేశారు. తాను నగదు సంపాదన కోసం కోట్లాది రూపాయలు పెట్టుబడిగా పెట్టలేదని, కేవలం కావలి ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం మాత్రమే వాటిని నిర్మించానన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత ప్రజలకు అవకాశం ఉన్నంత మేరకు సేవ చేస్తున్నానన్నారు. బీద రవిచంద్ర రాజకీయాల్లో రింగ్ లీడర్‌గా ఎదిగి ఎలా అక్రమార్జనలకు పాల్పడ్డారో మీడియాలోనే పుంఖాను పుంఖాలుగా కథనాలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రశాంతంగా ఉండే కావలి నియోజకవర్గంలో గ్రామాలు, కులాలు, కుటుంబాల మధ్యన చిచ్చుపెట్టి ఎలా పబ్బం గడుపుకొన్నాడో అందరికీ తెలుసునన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జంపాని రాఘవులు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, తదితరులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదరిస్తుండడంతో ఆయనపై ఆ వర్గాల్లో ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. దానిని చెడగొట్టాలని టీడీపీ నాయకులు పలు రకాల పగటి వేషాలు, నాటకాలు వేస్తూ కావలిలో ఏదో జరిగిపోతుందని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలిలో టీడీపీ ఖాళీ కావడంతో, ప్రజల్లో ఉందని భ్రమలు కల్పించడానికి మీడియా ద్వారా ప్రచారం పొందడానికి విచిత్రమైన ఫీట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణంలోని వార్డుల ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా జగనన్న క్రికెట్ పోటీలు



కావలి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే రామిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి



మర్రిపాడు: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సుబ్బరాజు

కావలి రూరల్ : పట్టణంలోని తుమ్మలపెంటరోడ్డు జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగుతున్న వైఎస్ జగనన్న క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆర్‌ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్, గీతాంజలి స్కూల్ మధ్యన ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత పీ అనూరాధ హాజరై ఇరుజట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ మ్యాచ్‌లో ఆర్ఎస్ఆర్‌పై గీతాంజలి జట్టు విజయం సాధించింది.

సంక్రాంతి క్రికెట్ పోటీలు ప్రారంభం

మర్రిపాడు: సంక్రాంతిని పురస్కరించుకుని చుంచులూరులో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను బీజేపీ నాయకుడు ఎంపీ సుబ్బరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకొనేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు. అందుకే క్రికెట్ పోటీలు, బాల్‌బ్యాడ్మింటన్, వ్యాసరచన, రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా క్రికెట్ పోటీల్లో 30 జట్లు పోటీ పడుతుండగా, తొలిరోజు ఇర్లపాడు, కదిరినాయుడుపల్లి, ఎగువపల్లి, రాజుపాళెం బీ, చుంచులూరు సీ జట్లు విజయం సాధించాయి. సర్పంచ్ చీలపోగు చామంచయ్య, మాజీ సర్పంచ్‌లు దువ్వూరు జయదేవ్, యలగాల వెంకటేశ్వర్లు, విశ్రాంత ఎంఈఓ సత్యనారాయణ, విశ్రాంత హెచ్ఎం కలిశెట్టి వెంకటరమణయ్య, విశ్రాంత వార్డెన్ చీర్ల రామకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు మోహన్‌రాజు, రోశిరెడ్డి, రాజేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



కనుపూరుపల్లి పాఠశాలలో వివేకానందుడికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ యువజన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానందుడి జీవిత చరిత్ర, బోధనలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో విశ్రాంత ఉపాధ్యాయుడు, రచయిత వెలిచెట్ల నారాయణరావు, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: కనుపూరుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, నాగేశ్వరరావు నివాళులర్పించారు. వివేకానందుడి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

పంచాయతీ సమావేశంలో స్వల్ప ఉద్రిక్తత

ఆత్మకూరురూరల్/ఆత్మకూరు: అప్పారావుపాళెం సచివాలయంలో బుధవారం నిర్వహించిన పంచాయతీ సమావేశంలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచ్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో స్థానికులైన జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎంపీటీసీ వేణమ్మ తదితరులు పాల్గొన్నారు. అజెండాలోని అంశాలపై చర్చ ప్రారంభం కాగానే విపక్ష పార్టీల సానుభూతిపరులు గది బయట నిలబడి అధికారులను ఉద్దేశించి అసభ్యకరంగా మాట్లాడడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కాగా పంచాయతీ సమావేశం నిర్వహిస్తుండగా టీడీపీ మద్దతుదారుడు చంద్రా మల్లికార్జుననాయుడు పంచాయతీ కార్యాలయంలోకి రాబోయాడని, సభ్యులు మాత్రమే పాల్గొనాలని అడ్డుకున్నందుకు అసభ్యకరంగా దూషించాడని పంచాయతీ కార్యదర్శి బొటిక నరసింహులు బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు ఎస్సై ఎం శివశంకరరావు తెలిపారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్షలు

చేజర్ల: ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వంపై గురువారం నుంచి సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలలిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 యనమదల, 18న మడపల్లి, 20న మాముడూరు, 23న నాగులవెలటూరు, 24న నెర్నూరు, 27న ఏటూరు, 31న పాతపాడు సచివాలయాల వద్ద మధ్యాహ్నం 2.30 గంటలకు సమీక్ష సమావేశాలు జరుగుతాయని వివరించారు.

సైనిక నిధికి రూ.70,195 విరాళం సేకరణ

ఆత్మకూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు సైనిక సంక్షేమ నిధికి విరాళాల ద్వారా రూ.70,195 సేకరించినట్లు ఎంఈఓ షేక్ నజీర్ బాషా బుధవారం తెలిపారు. ఈ మొత్తాన్ని డీఈఓకు పంపనున్నట్లు చెప్పారు. దేశ రక్షణకు నిరంతరం పాటుపడే సైనికుల సంక్షేమ నిధికి ప్రతిఒక్కరూ తమవంతు సాయం అందజేయాలని కోరారు.

సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

ఉదయగిరి: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి సుదూర ప్రాంతాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, బెంగళూరుకు రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనంగా ఆరు సర్వీసులు నడుపుతున్నామని చెప్పారు. ప్రత్యేక సర్వీసుల్లోనూ సాధారణ చార్జీలే ఉంటాయన్నారు. ఆర్టీసీ సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాడు-నేడు పనుల పరిశీలన

సంగం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను విద్యా సంక్షేమ మౌలిక వసతుల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్‌కుమార్ బుధవారం పరిశీలించారు. పనుల నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి పురోగతిని ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రిని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆర్‌బీకే తనిఖీ

వరికుంటపాడు: రామాపురం రైతుభరోసా కేంద్రాన్ని ఏఓ జీ కిరణ్ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ నెల 31లోగా ఈక్రాప్ నమోదు పూర్తిచేయాలన్నారు. పీఎం కిసాన్ ఈకేవైసీని ఈ నెల 15లోగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట వీఏఏ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పేర్నాటిని ఆశీర్వదించండి



కొండాపురంలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌గౌడ్

వింజమూరు: తూర్పురాయలసీమ పట్టభదుల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాం సుందర్‌రెడ్డిని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ప్రచార ఇన్‌చార్జి ఉప్పల ప్రసాద్‌గౌడ్ కోరారు. బుధవారం వింజమూరులో పేర్నాటికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పేర్నాటికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జూపల్లి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: తూర్పురాయలసీమ పట్టభదుల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యాం సుందర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ ఉదయగిరి, ఆత్మకూరు ప్రచార ఇన్‌చార్జి ఉప్పల ప్రసాద్‌గౌడ్ కొండాపురం మండలంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను, కరపత్రాలను పార్టీ మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్ర ప్రసాద్ ఇంటి వద్ద ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల రాజకీయాలను సహించబోం



విలేకరులతో మాట్లాడుతున్న మద్దిబోయిన వీరరఘు

బిట్రగుంట: ప్రశాంతంగా ఉన్న కావలి నియోజకవర్గంలో కుల రాజకీయాలు చేయడం ద్వారా అమాయకులను రెచ్చగొట్టాలని చూస్తే సహించేది లేదని వైఎస్సార్‌సీపీ నేత మద్దిబోయిన వీరరఘు హెచ్చరించారు. బోగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో బీద రవిచంద్ర నేతృత్వంలో దగదర్తికి చెందిన మాలెపాటి సుబ్బానాయుడు ఎస్సీ సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని కులరాజకీయాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని బీద రవిచంద్ర సహకారంతో ఎస్సీలను నిలువు దోపిడీ చేసిన ఘనత మాలెపాటి సుబ్బానాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీగా నిలబడిన సుబ్బానాయుడికి ఓట్లు వేయలేదనే కక్షతో ఎస్సీలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన విషయం కూడా ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ముసునూరు కరుణాకర్, కడనూతలకు చెందిన పైడి హర్ష విషయంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఉలవపాళ్ల పెట్రోల్ బంక్‌లో జరిగిన ఘటనలో కూడా పోలీసులు నిష్పక్షపాతంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన విషయం తెలిసిందేనన్నారు. వైఎస్సార్‌సీపీ, కావలి ఎమ్మెల్యేను నేరుగా ఎదుర్కోలేక ఎస్సీ సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయాలని చూస్తే ఎస్సీ, ఎస్టీలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తూపిరి పెంచలయ్య, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య, నాయబ్ రసూల్, సుందరరాజ్, కుందుర్తి శ్రీనివాసులు, మల్లి మోహన్, ఎల్లయ్య, మునగాల జనార్దన్‌రెడ్డి, పోతల ప్రసాద్, సమీవుల్లా పాల్గొన్నారు.

జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్

వరికుంటపాడు: ఉపాధి జాబ్‌కార్డులకు కూలీల ఆధార్‌ను త్వరితగతిన అనుసంధానం చేయాలని ఏపీఓ బీ శ్రీనివాసరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8,355 జాబ్‌కార్డులకు ఆధార్ సీడింగ్ చేయాల్సి ఉందన్నారు. ప్రతిరోజూ నాలుగు వేల మంది కూలీలకు పని కల్పించాలని లక్ష్యమని, ఉపాధి సిబ్బంది లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త పనులు గుర్తించామన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించాలన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఆత్మకూరురూరల్: మహిమలూరులో బుధవారం పారిశుధ్యం పనులు ముమ్మరంగా నిర్వహించారు. తూర్పువీధిలోని మట్టికాలువలో మురుగు నిల్వ ఉండడంతో దోమలు పెరిగి అనారోగ్యం పాలవుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎంపీడీఓ శ్రీనివాసులు స్వయంగా జేసీబీ సాయంతో పూడిక తొలగించారు. సర్పంచ్ పట్టెడ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి పల్లవోలు భాస్కర్, సచివాలయ మహిళా పోలీసు నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు

వరికుంటపాడు: తిమ్మారెడ్డిపల్లిలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందించారు. వరికుంటపాడు పీహెచ్‌సీ సిబ్బంది 60 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఏఎన్ఎం రేష్మ పాల్గొన్నారు.

13న సంక్రాంతి ఆటల పోటీలు

ఆత్మకూరు: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ కార్యదర్శి నందా శ్రీనివాసులు బుధవారం తెలిపారు. సెలవుల్లో యువత చెడు మార్గం పట్టకుండా ఏటా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్, ఫుట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్, తదితర పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆసక్తి కలిగిన యువత 97016 97301, 97053 86857 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఉపకార వేతనాల పంపిణీ



దుత్తలూరు: యువ అన్‌స్టాపబుల్, సీడ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. స్థానిక సీడ్స్ సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీడ్స్ సంస్థ ప్రతినిధులు పురుషోత్తమ్, వేణుగోపాల్‌రెడ్డి, రసూల్ మాట్లాడుతూ పదో తరగతిలో 85 శాతానికిపైగా మార్కులు సాధించి చదువుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలను గుర్తించి వారికి ఇంటర్, డిగ్రీ చదువులకు గానూ రూ.2 లక్షల వంతున ఉపకారవేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్‌స్టాపబుల్ సభ్యులు టీనా, స్వాతి, సీడ్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.